క్లుప్తంగా

పరిసరాల శుభ్రత ముఖ్యం



చెత్త సేకరణపై అవగాహన కల్పిస్తున్న ఈఓపీఆర్‌డీ గఫూర్

రామసముద్రం: పరిసరాల శుభ్రత ముఖ్యమని ఈవోపీఆర్‌డీ గఫూర్ తెలిపారు. గురువారం చెంబకూరు, మూగవాడి పంచాయతీల్లో తడి, పొడిచెత్తపై ప్రజలకు అవగాహన కల్పించారు. చెత్త వాహనం వెనక్కింటి వెళ్లి మైక్‌తో ప్రచారం చేసి పలు సూచనలిచ్చారు. ఇంటింటా చెత్తను వేరువేరుగా సేకరించి , చెత్త సేకరణ వాహనంలో వేయాలని సూచించారు. వాటిని వేరుగా డంపింగ్ యార్డుకు తరలిస్తామన్నారు. అలాగే వర్షాలకు మురుగుకాలువల్లో పేరుకుపోయిన చెత్తచెదారాన్ని శుభ్రం చేయాలని సెక్రటరీలకు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ రెడ్డిశేఖర్ పాల్గొన్నారు.

మహాభారత యజ్ఞం ప్రారంభం



హరికథాగానం చేస్తున్న జ్యోత్స్న

పీలేరురూరల్ : స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో ధ్వజారోహణం కార్యక్రమంతో మహాభారత యజ్ఞం ప్రారంభించారు. గురువారం ఉదయం ధ్వజారోహణం నిర్వహించారు. మధ్యాహ్నం భాగవతారిణి ఇ.జ్యోత్స్న ×సర్పయాగం× హరికథాగానం ఆలపించారు. ఈ కార్యక్రమానికి నాగరాజ నాయక్ ఉభయదాతలుగా వ్యవహరించారు. శనివారం నుంచి రాత్రి కథలు ప్రారంభం అవుతాయని నిర్వాహకులు తెలిపారు.

హెచ్చరిక బోర్డు ఏర్పాటు



ప్రభుత్వ భూమిలో హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసిన అధికారులు

కురబలకోట: మండలంలోని సర్కారు తోపు దగ్గరున్న నందిరెడ్డిగారిపల్లె వద్ద సర్వే నంబరు 612లోని తొమ్మిది సెంట్ల భూమిని ప్రభుత్వ భూమిగా గుర్తించి హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసినట్లు తహసీల్దారు తపస్విని గురువారం తెలిపారు. సదరు భూమిని వంక పొరంబోకు స్థలంగా గుర్తించి స్వాధీనం చేసుకున్నామని పేర్కొన్నారు. ఇందులో ఎవరూ ప్రవేశించరాదని హెచ్చరించారు

ఐసీడీఎస్ కార్యాలయ జీపు వేలం

తంబళ్లపల్లె: ఐసీడీఎస్ కార్యాలయంలో ఈనెల 27వతేదీ ఉదయం 10గంటలకు కార్యాలయ పాతబడిన ప్రభుత్వ వాహనం జీపు ఏపీ03 డీ1918 నంబరు గల జీపు వేలం పాట నిర్వహిస్తామని సీడీపీఓ నాగవేణి తెలిపారు. మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ నిర్ణయించిన రూ.39,500తో పాట మొదలవుతుందన్నారు. ఆసక్తికలిగినవారు ఐసీడీఎస్ ఆఫీసర్, ప్రాజెక్టు, తంబల్లపల్లె పేరును రూ.1000 డీడీ చెల్లించి పాటలో పాల్గొనాలని కోరారు.

ఎమ్మెల్యే పరామర్శ

బి.కొత్తకోట: ఇల్లు కూలి తీవ్రంగా గాయపడిన తల్లి, కుమారుడిని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి గురువారం పరామర్శించారు. పెద్దతిప్పసముద్రం మండలం జిల్లోళ్లపల్లికి చెందిన పి.నేత్రవతి, పి.శంకరప్ప మట్టిమిద్దెలో నివాసం ఉంటున్నారు. నాలుగురోజుల క్రితం ఉరుములు, మెరుపులతో వర్షం కురిసింది. ఇంటిలో నిద్రిస్తుండగా బండకూలి మీదపడ్డాయి. అదృష్టవశాత్తు ప్రాణపాయం తప్పినా తీవ్ర గాయాలయ్యాయి. బాధితులు మదనపల్లెలో చికిత్స పొందుతుండగా ఎమ్మెల్యే పరామర్శించి ధైర్యం చెప్పారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఉమాపతిరెడ్డి, మాజీ వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి, బూర్లపల్లె సర్పంచు సుబ్బిరెడ్డి, మాజీ సర్పంచు గిరీస్వామి, ప్రవీణ్‌రెడ్డి, కులదీప్‌రెడ్డి, కిషోర్ తదితరులు ఉన్నారు.

వాహనాల తనిఖీ

వీరబల్లి : మండల కేంద్రంలో గురువారం స్థానిక ఎస్ఐ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వాహనాలు ఆపి డ్రైవర్లకు ఉండాల్సిన లైసెన్సులు, ముఖ్యంగా హెల్మెంట్ లేని వారికి జరిమానా విధించారు. వీటితోపాటు ఆటోలు, ఫోర్ వీలర్స్, ట్రాన్స్‌పోర్ట్ వాహనాలను ఆపి తనిఖీలు చేయడమే కాకుండా సంబంధించిన రికార్డులను పరిశీలించారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ ముఖ్యంగా యువత వాహనాలు నడిపేటప్పుడు ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలని సూచించారు.

ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలి

లక్కిరెడ్డిపల్లి : ద్విచక్రవాహనదారులు హెల్మెట్‌ను ధరించి ప్రాణాన్ని రక్షించుకోవాలని లక్కిరెడ్డిపల్లి ఎస్ఐ రవీంద్రబాబు పేర్కొన్నారు. బైక్ నడిపేటప్పుడు ప్రమాదాలకు గురైనప్పుడు హెల్మెట్ ధరించకపోవడం వల్ల చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. నిబంధనలు పాటించని వాహనాలను సీజ్ చేస్తామన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనదారులు సహకరించాలని కోరారు.

భజే వాయుపుత్రం.. భజే రుద్రరూపం

- ఘనంగా హనుమజ్జయంతి ఉత్సవాలు
- ప్రత్యేక పూజలు చేసిన భక్తులు



మదనపల్లె రూరల్ : ఆంజనేయస్వామిని దర్శించుకున్న నిసార్‌అహ్మద్



మదనపల్లె రూరల్ : బైక్‌ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్న యువకులు

పీలేరు : హనుమాన్ జయంతిని పురస్కరించుకుని గురువారం స్థానిక యర్రమరెడ్డి గుట్టలోని శ్రీ అభయహస్త ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. ఉదయం స్వామివారికి అభిషేకం, వడపూజ, ఆకుపూజ, హోమం నిర్వహించారు. సాయంత్రం స్వామివారి ఊరేగింపు మేళతాలాలు, మంగళవాయిద్యాల నడుమ ఘనంగా నిర్వహించారు. జెడ్పీటీసీ ఎ.టి. రత్నశేఖర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ ఎ.టి.సుజాత ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు జరిపించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అలాగే స్థానిక సదుం మార్గంలోని శ్రీ వీరాంజనేయస్వామి ఆలయంలోనూ హనుమజ్జయంతి పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అంతేకాకుండా వేపులబైలు పంచాయతీ కంచంవారిపల్లె వద్ద ఆంజనేయస్వామి ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు.

ప్రత్యేక పూజలు చేసిన నిసార్ అహ్మద్

మదనపల్లె రూరల్ : హనుమాన్ జయంతి సందర్భంగా గురువారం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త నిసార్‌అహ్మద్ పట్టణంలోని కాట్లాటపల్లె రోడ్డు ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. స్థానిక వైఎస్సార్ సీపీ కౌన్సిలర్లు రామిశెట్టి శివయ్య, ఎస్.వి.రమణ, వైఎస్సార్ సీపీ నాయకులు నిసార్ అహ్మద్‌కు స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు. అనంతరం నిసార్ అహ్మద్, ఆలయ కమిటీ సభ్యులతో కలిసి భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా నిసార్ అహ్మద్ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలందరికీ హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. శక్తిమంతుడు, సమర్థుడైన కార్యసాధకుడు ఆంజనేయుడు అని అన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు అనిల్‌రెడ్డి, శారదారెడ్డి, కొత్తపల్లె మహేష్, లక్ష్మీనారాయణ, నాగమణి, చిన్న, చరణ్, మహేష్, మల్లికార్జునరెడ్డి, యూనస్, శ్రీకాంత్, చిన్న పాల్గొన్నారు.

వైభవంగా హనుమాన్ శోభాయాత్ర

హనుమాన్ జయంతి సందర్భంగా గురువారం సాయంత్రం మదనపల్లె పట్టణంలో నిర్వహించిన హనుమాన్ శోభాయాత్ర వైభవంగా సాగింది. హనుమాన్ నామస్మరణతో మదనపల్లె పురవీధులు మార్మోగాయి. హనుమాన్ జయంతి సందర్భంగా హిందూ చైతన్యవేదిక ఆధ్వర్యంలో హనుమాన్ శోభయాత్రలో భాగంగా పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే షాజహాన్‌బాషా, రాజంపేట బీజేపీ పార్లమెంటరీ అధ్యక్షులు సాయిలోకేష్, బీజేపీ నాయకులు చల్లపల్లె నరసింహారెడ్డి, యల్లంపల్లె ప్రశాంత్, జనసేన మైఫోర్స్ మహేష్ తదితరులు బైక్‌ర్యాలీలో పాల్గొన్నారు.

మదనపల్లె పట్టణంలో..

మదనపల్లె సిటీ: మదనపల్లె పట్టణంలో గురువారం పలు ఆంజనేయస్వామి ఆలయాల్లో హనుమాన్ జయంతి వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్థానిక బీటీ కాలేజీ మైదానం వద్దనున్న వరాల ఆంజనేయస్వామి ఆలయంలో వేద పండితులు శివస్వామి ఉదయం స్వామి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ ఏడాది ఆలయంలో హనుమాన్‌మాల ధరించిన భక్తులు ఇరుముడులు చెల్లించి మొక్కులు తీర్చుకున్నారు. సాయంత్రం సుమారు 250 అడుగుల ఆంజనేయస్వామి తోకకు ప్రత్యేక పూజలు చేశారు. దీంతోపాటు అప్పారావువీధిలోని ఘటికాచల ఆంజనేయస్వామి ఆలయం, దేవళంవీధిలోని ఆంజనేయస్వామి ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మదనపల్లె మండలం సీటీఎంలోని ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

వెంకన్న సేవలో నిస్సార్‌అహ్మద్

మదనపల్లె పట్టణం కాట్లాటపల్లెరోడ్డులోని ఆంజనేయస్వామి ఆలయంలో జరిగిన హనుమజయంతి వేడుకల్లో వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త నిసార్‌అహ్మద్ పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. కౌన్సిలర్లు వెంకటశివ, ఎస్.వి.రమణ, శారదారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు అనిల్, లక్ష్మీనారాయణ, నాగమణి, మనోహర్, చిన్న, చరణ్, మహేష్, మల్లికార్జునరెడ్డి, యూనస్, శ్రీకాంత్, చిన్న పాల్గొన్నారు.

కనుల పండువగా హనుమాన్ జయంతి

పెద్దతిప్పసముద్రం: స్థానిక శ్రీ ప్రసన్న పార్వతీ సమేత విరూపాక్షేశ్వర స్వామి ఆలయంలో గురువారం జరిగిన హనుమాన్ జయంతి వేడుకలు కనుల పండువగా నిర్వహించారు. ఆలయం సేవకులు సనగరం పట్టాభి రామయ్య ఆధ్వర్యంలో ఆంజనేయస్వామి ఉత్సవ విగ్రహానికి వేద పండితులు మణికంఠ శర్మ పంచామృతాభిషేకం, తమలపాకు పూజ, వడమాల అలంకారంతో పాటు భక్తిశ్రద్దలతో అభిషేకాలు, పూజలు నిర్వహించారు. లండన్‌లో స్థిరపడిన కొత్త సారిక, కొత్త వినోద్ దంపతులు భక్తుల అన్న ప్రసాదం కోసం రూ.12,500 నగదు అందజేశారని సేవకులు పేర్కొన్నారు. రాత్రికి తిరుపతికి చెందిన భాగవతారిణి నాగరత్నచే హరికథా కాలక్షేపం జరుగునని పేర్కొన్నారు. అదే విధంగా మండలంలోని అన్ని ఆంజనేయస్వామి ఆలయాల్లో పూజలు నిర్వహించగా పులికల్లులోని ఆలయంలో రామకోటి కార్యక్రమం నిర్వహించారు.

గుర్రంకొండ: మండలంలోని గుర్రంకొండ, ఎగువ అమిలేపల్లె, మామిళ్లవారిపల్లె,టి. పసలవాండ్లపల్లె, తరిగొండ గ్రామాల్లో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. గురువారం ఆయా గ్రామాల్లోని స్వామి వారి ఆలయాల్లో వేకువజామునే స్వామివారికి పలురకాల నైవేద్యాలు సమర్పించారు. పలుచోట్ల తమలపాకులతో ఆకుపూజలు ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. పలు ఆలయాల్లో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు కిరణ్‌కుమార్ శర్మ, ఉమ్మన్నస్వామి, జీవన్ పాల్గొన్నారు.

రామసముద్రం: రామసముద్రం మండలంలోని ఆంజనేయస్వామి ఆలయాల్లో గురువారం హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని బజారువీధిలోని శ్రీ వీరాంజనేయస్వామి , అరికెల, వై.కురప్పల్లి తదితర ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం అభిషేకాలు నిర్వహించి, తమలపాకులు, పూలతో విశేషంగా అలంకరించారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి భక్తిశ్రద్ధలతో పూజలు చేసి, మొక్కులు చెల్లించారు. అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

కలకడ మండలంలో..

కలకడ : హనుమాన్ జయంతి సందర్భంగా గురువారం మండలంలోని కె.బాటవారిపల్లె శ్రీపంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో, ఎర్రకోటపల్లె కోటమిట్ట ఆంజనేయస్వామి ఆలయంలో అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు.



పీలేరు : ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న అర్చకుడు



మదనపల్లె సిటీ: మామిడి పండ్ల అలంకరణలో వరాల ఆంజనేయస్వామి



పెద్దతిప్పసముద్రం: పూజలందుకుంటున్న స్వామి



గుర్రంకొండ: ప్రత్యేక అలంకరణలో ఆంజనేయుడు



రామసముద్రంలో..



కలకడ : విద్యుత్ దీపాల అలంకరణలో చాందినీబండి

వైభవంగా గంగమ్మ జాతర



ఆలయంలో ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి, నాయకులు

తంబళ్లపల్లె: మండలంలోని కోటకొండలో వెలసిన కోటకొండ గంగమ్మ ఆలయంలో గురువారం జాతరను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి గంగమ్మతల్లికి ప్రత్యేక పూజలు చేశారు. నియోజకవర్గంలో వర్షాలు కురిసి ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని గంగమ్మతల్లికి మొక్కుకున్నారు. అనంతరం స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో చర్చించారు. సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. సర్పంచ్ అరుణ, ఎంపీటీసీ సభ్యురాలు కవిత, నాయకులు రఘునాథరావు చంద్రశేఖర్, పద్మనాభరెడ్డి, మల్లికార్జున, నరసింహనాయుడు పాల్గొన్నారు.

గిరిజనులను ఆదుకోవాలి



మాట్లాడుతున్న సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి టి.ఎల్. వెంకటేష్

కేవీపల్లె : ప్రభుత్వం గిరిజనులకు సంక్షేమ పథకాలు అందించి ఆదుకోవాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి టి.ఎల్. వెంకటేష్ కోరారు. గురువారం మండలంలోని కలికిరివాండ్లపల్లెలో గిరిజనులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గిరిజనుల సంక్షేమాన్ని రాష్ట్ర ప్రభుత్వం విస్మరించిందని ఆరోపించారు. గిరిజనులు అన్ని రంగాల్లో రాణించి ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వం సహకారం అందించాల్సిన అవసరం ఉందన్నారు.కలికిరివాండ్లపల్లెలో పక్కా గృహాలు లేక గుడిసెల్లో జీవనం సాగిస్తున్న గిరిజనులకు ఇళ్లు మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు చెంగయ్యదొర, సుమిత్ర, సౌజన్య పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయాన్ని ఆచరిద్దాం

చిన్నమండెం : మండల పరిధిలోని మల్లూరు గ్రామం గంగిరెడ్డిగారిపల్లెలో ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ గురించి ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పిస్తూ గురువారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదర్శ రైతులు వెంకటలక్ష్మమ్మ, అంజనమ్మలను ఘనంగా సన్మానించారు. అనంతరం పీఎండీఎస్ వలన కలిగే లాభాలు, ప్రయోజనాలు, మోడల్స్, కిచెన్ గార్డెన్ గురించి ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులకు అవగాహన కల్పించారు.

వైఎస్సార్‌సీపీ యువ నాయకుడు ఆకస్మిక మృతి



దివాకర్ మృతదేహానికి నివాళులర్పిస్తున్న నిసార్‌అహ్మద్

మదనపల్లె రూరల్ : పట్టణంలోని రామారావుకాలనీకి చెందిన వైఎస్సార్‌సీపీ యువనాయకులు దివాకర్ గురువారం ఆకస్మికంగా మృతి చెందారు. మెట్లపై నుంచి కిందకు దిగుతుండగా కాలుజారి తీవ్రంగా గాయపడి దివాకర్ మరణించారు. విషయం తెలుసుకున్న నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త నిసార్‌అహ్మద్ దివాకర్ భౌతిక కాయాన్ని సందర్శించి కుటుంబసభ్యులను పరామర్శించారు. యువనాయకులు దివాకర్, వైఎస్సార్ సీపీ నాయకుడిగా పార్టీకి ఎనలేని సేవలందించారన్నారు. ఆయన అకాల మరణం బాధాకరమని, వారి కుటుంబసభ్యులకు వైఎస్సార్ సీపీ తరపున ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నామన్నారు. వైఎస్సార్ సీపీ నాయకులు ఆర్టీఏ నూర్, నర్సింహులు, నవీన్, కేశవ, సుధాకర్ నాయుడు, గంగులేరెడ్డి, శీన, మల్లికార్జున, ఖాజాపీర్ పాల్గొన్నారు.

విద్యార్థిని రాష్ట్రస్థాయి అవార్డు



డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న గుణ విజయ

మదనపల్లె రూరల్ : రాష్ట్ర బయోడైవర్సిటీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో పట్టణంలోని శ్రీ జ్ఞానాంబిక డిగ్రీ కళాశాల విద్యార్థిని గుణవిజయ రాష్ట్రస్థాయి అవార్డును దక్కించుకుంది. ఎస్వీ యూనివర్శిటీ డైరెక్టరేట్ ఆఫ్ స్టూడెంట్ వెల్ఫేర్ అండ్ కల్చరల్ ఎఫైర్స్ ఆధ్వర్యంలో ఎస్వీ యూనివర్శిటీ గతవారం నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో జ్ఞానాంబిక విద్యార్థిని ఉత్తమ ప్రతిభ కనపరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ గుణవిజయ ప్రతిభ చూపి ప్రథమస్థానం సాధించింది. గురువారం విజయవాడలో బయోడైవర్సిటీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో వ్యాసరచన, వక్తృత్వ, పెయింటింగ్, ఫొటోగ్రఫీ పోటీల్లో గెలుపొందిన విజేతలకు డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ చేతుల మీదుగా సర్టిఫికెట్లు, జ్ఞాపికలు అందజేశారు. రాష్ట్రస్థాయి అవార్డు అందుకున్న గుణ విజయను కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ రాటకొండ గురుప్రసాద్, ప్రిన్సిపాల్ సురభి రమాదేవి, బయోటెక్నాలజీ హెచ్ఓడీ డాక్టర్ రమ్య అభినందించారు.

డంపింగ్ యార్డులను వినియోగించుకోవాలి



తడిచెత్త, పొడిచెత్త సేకరణపై ప్రజలు అడిగి తెలుసుకున్న టీఎల్‌డీడీఓ అమరనాథరెడ్డి

తంబళ్లపల్లె: మండలంలోని గ్రామ పంచాయతీలలో నిర్మించిన సంపద తయారీ కేంద్రాలు (డంపింగ్‌యార్డులు) వినియోగించుకునేందుకు పంచాయతీ కార్యదర్శులు చొరవ చూపాలని డీఎల్‌డీఓ, నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ అమరనాథరెడ్డి ఆదేశించారు. గురువారం ఆయన తంబళ్లపల్లె పంచాయతీల్లో పర్యటించారు. డపింగ్‌యార్డుల్లోని వానపాములు తయారీ కిట్లను పరిశీలించారు. పశువుల తాగునీటి కోసం నిర్మించిన తొట్లెలను మండల కేంద్రంలోని పారిశుద్ధ్య పనులు పరిశీలించారు. ఇళ్ల వద్దకు వెళ్లి తడిచెత్త , పొడిచెత్త సేకరణ తీరును అడిగి తెలుసుకున్నారు. మండలంలో పారిశుద్ధ్య మెరుగు చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ ఉపేంద్రరెడ్డిని ఆదేశించారు. ఎంపీడీఓ కార్యాలయంలో కార్యదర్శులతో యోగా గురించి తెలియజేశారు. కార్యాలయం ఏఓ థామస్ పాల్గొన్నారు.

విద్యార్థులపై వార్డెన్లు నిఘా ఉంచాలి



మాట్లాడుతున్న సీఐ సత్యనారాయణ

కురబలకోట: వివిధ ప్రభుత్వ, ప్రైవేటు (పీజీ) హాస్టల్ విద్యార్థుల పట్ల హాస్టల్ నిర్వాహకులు నిఘా ఉంచాలని మదనపల్లె రూరల్ సర్కిల్ సీఐ సత్యనారాయణ సూచించారు. గురువారం అంగళ్లులోని వివిధ హాస్టళ్ల నిర్వాహకులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ హాస్టళ్లు ఇంటి తర్వాత ఇళ్లు లాంటివన్నారు. విద్యార్థుల ప్రవర్తన ఆధారంగా వారి భవిష్యత్తు ఆధారపడి ఉంటుందన్నారు. విద్యార్థుల నడవడిక, ఆచరణ, అలవాట్లపై జాగ్రత్త వహించాలన్నారు. ఇటీవల వివిధ ప్రాంతాల్లోని హాస్టళ్లలో విద్యార్థులు మానసిక ఒత్తిడి, అనుచిత ప్రవర్తన ఘటనలు వెలుగులోకి వచ్చాయన్నారు. విద్యార్థులతో హాస్టల్ వార్డెన్లు ఎప్పటికప్పుడు మాట్లాడుతూ వారి వ్యక్తిగత, మానసిక ప్రవర్తనను గమనించాలని పేర్కొన్నారు. తల్లిదండ్రులు కూడా తగిన శ్రద్ధ వహించాలన్నారు. అనంతరం ముదివేడు ఎస్ఐ దిలీప్‌కుమార్ మాట్లాడుతూ హాస్టల్ విద్యార్థుల పట్ల పర్యవేక్షణ అవసరమన్నారు. ట్రిపుల్ ఆర్ ప్రెసిడెంట్ నాదేళ్ల ద్వారకనాథ్, పీఆర్ఓ మారుతీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సంఘమిత్రను విధులలోకి తీసుకోవాలి

కలికిరి: గతంలో తొలగించిన సంఘమిత్రను తిరిగి విధులలోకి తీసుకోవాలని హైకోర్టు ధర్మాసనం డివిజన్ బెంచ్ తీర్పునిచ్చింది. మండలంలోని పత్తేగడ గ్రామానికి చెందిన వీఓ-1 పరిధిలోని సంఘమిత్ర శారద అక్రమాలకు పాల్పడ్డారనే ఆరోపణలతో ఆమెను అధికారులు విధుల నుంచి తొలగించారు. ఆ స్థానంలో కిరణ్మయిని సంఘమిత్రగా నియమించారు. దీంతో శారద హైకోర్టును ఆశ్రయించారు. విచారించిన హైకోర్టు సింగిల్ జడ్జి వెల్లడించిన తీర్పు మేరకు తిరిగి విధులలోకి చేరారు. అయితే సింగిల్ జడ్జి తీర్పుపై కిరణ్మయి డివిజన్ బెంచ్‌కు అప్పీల్‌కు వెల్లడంతో పరిశీలించిన డివిజన్ బెంచ్ జడ్జిలు సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులను తోసిపుచ్చారు. కిరణ్మయిని విధులలోకి తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అయితే ఉత్తర్వులను పరిశీలించిన సంబంధిత అధికారులు మౌనంగా ఉండటం విమర్శలకు తావిస్తోంది.

కళాశాల ఏర్పాటుకు భూమిపూజ

చిట్వేలి : మండల పరిధిలోని సి.కందులవారిపల్లి పంచాయతీలో రూ. 1.20 కోట్లతో నిర్మించనున్న కస్తూర్బా జూనియర్ కళాశాలకు ఎమ్మెల్యే అరవ శ్రీధర్, నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ ముక్కా రూపానందరెడ్డి భూమిపూజ చేశారు. ఎ ముక్కా సాయివికాస్‌రెడ్డి పాల్గొన్నారు.

మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకుల తొలగింపు

మదనపల్లె రూరల్ : ఏఐటీయూసీ అనుబంధ విభాగం, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్‌లో నాయకులుగా ఉంటూ, ఆర్థిక అరాచకాలకు పాల్పడిన ముగ్గురిని బాధ్యతల నుంచి తొలగించినట్లు మదనపల్లె మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షుడు సాంబశివ తెలిపారు. గురువారం మీడియాకు విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్, మదనపల్లె మున్సిపాలిటీ కార్యదర్శి నాగరాజు, కమిటీ సభ్యులు పృథ్వీరాజ్, ఓబులేసు యూనియన్‌లో ఆర్థిక అరాచకాలకు పాల్పడినట్లు విచారణలో తేలిందన్నారు. దీంతో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు, అన్నమయ్య జిల్లా ఇన్‌చార్జి రామచంద్రయ్య సూచన మేరకు వారిని యూనియన్ బాధ్యతల నుంచి తొలగించామని ప్రకటించారు.

వికసించిన మే పుష్పాలు

ప్రతీ ఏటా మే నెలలో ప్రకృతి ప్రియులను అలరించే మే పుష్పాలు విరబూశాయి. ఏడాదిలో ఒక్కసారే వికసించే ఈ పుష్పం అందరినీ ఆకట్టుకుంటుంది. మే నెల రాగానే ఈ పుష్పం కోసం అనేక మంది ప్రకృతిని ఆస్వాధించే వారు ఆసక్తిగా ఎదురు చూస్తారు. మదనపల్లె పట్టణం శేషప్పతోటలోని విశ్రాంత బ్యాంకు మేనేజర్ గొల్లపూడి తిరుపతిరావు ఇంటి పెరటిలో మే పుష్పాలు వికసించాయి. ఈ పుష్పాలు ఏడాదిలో ఒకసారి మాత్రమే వికసిస్తాయి. ఆకర్షణగా ఉన్న ఈ పుష్పాలను చూసేందుకు స్థానికులు ఆసక్తి చూపుతున్నారు. ఇది ప్రతికూల వాతావరణంలోనూ, ఇసుక నేలలలో పెరిగి ఎండ వేడిమికి మే నెలలో మాత్రమే కనిపిస్తుంది. దీంతో దీనికి మే పుష్పంగా పిలుస్తుంటారు. అరుదైన ఈ పుష్పాన్ని గొల్లపూడి తిరుపతి రావు ఇంటి ఆవరణలో పెంచుకుంటున్నారు. -మదనపల్లె సిటీ



పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

కలికిరి: పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని ఉపాధి హామీ పీడీ వెంకటరత్నం అన్నారు. గురువారం మండలంలోని సీఆర్‌పీఎఫ్ కేంద్రంలో ఉపాధి హామీ పథకంలో భాగంగా మూడు ఎకరాల విస్తీర్ణంలో పీడీ వెంకటరత్నం 2,700 మొక్కలను సీఆర్‌పీఎఫ్ అధికారుల ఆధ్వర్యంలో నాటారు. అలాగే అకిరామియాకి ప్లానిటేషన్‌లో భాగంగా 25 సెంట్లు విస్తీర్ణంలో 2,700 మొక్కలను నాటారు. కార్యక్రమాల్లో పీలేరు, కేవీపల్లి, వాల్మీకిపురం ఏపీఓలు అశోక్‌రెడ్డి, నాగరాజు, సునీల్ కుమార్, ఉపాధి టీఏలు, ఎఫ్ఏలు, సిబ్బంది పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న పీడీ వెంకటరత్నం, సీఆర్‌పీఎఫ్ అధికారులు